తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
14 మార్చి 2024
పేజీలు : 08



# నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**కీసర, మార్చి 13 (జనంసాక్షి) :** నేరాలు చేధించటం, నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపాలిటీ 9వ వార్డు లోని విష్ణుపురి కాలనీలో స్థానిక చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసుల సౌజన్యంతో సుమారు రూ.రెండు లక్షల అరవై వేల వ్యయంతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క సీసీ కెమెరా, వంద మంది పోలీస్ లతో సమానమని పేర్కొన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాతలను గుర్తించి, ప్రతి వార్డు, మున్సిపాలిటీలోని ప్రధాన కూడళ్ళు, జన సంచారం ఎక్కవగా ఉండే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాలతో ప్రజలకు మరింత రక్షణగా ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు, చోరీలు, గొడవలు, దాడులు వంటివి జరిగినప్పుడు నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు దోహదపడతాయాన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కొట్టె దివ్య దయాకర్, బదనాపురం శ్రీనివాస్, కౌకుట్ల అనంత రెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, సెక్టార్ ఎస్సై నాగరాజు, నాగారం పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్, కాలనీ వాసులు పైళ్లమల్లారెడ్డి, కొత్తగోపాల్ రెడ్డి, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, నంద కిషోర్ నాయుడు, వీరేషం గుప్తా, కృష్ణమాచార్యులు, శంకర్ రెడ్డి, సండ్లపురం అశోక్, కాకళ్ల శ్రీనివాస్, పాండురంగం, సాయికృష్ణ, ఉపేందర్, శ్రీనుగౌడ్, ఉమేష్, చిలుకూరి ప్రసాద్, ఉపేందర్, వెంకట చారీ, అల్లూరి రాంబాబు, వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్, జ్ఞానేశ్వరి, నర్సింహా, నర్సింహా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చీర్యాల గ్రామంలో అక్రమ నిర్మాణలపై అధికారులు కొరడా

- భారీ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు
- యాభై అక్రమ ఇంటి నిర్మాణాలను నేలమట్టం


మెయిన్‌లో

## డంపింగ్ పరిసరాలను వాసన రహితంగా తీర్చిదిద్దుతాం

### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



**జవహర్ నగర్, మార్చి 13, జనంసాక్షి :** జవహర్ నగర్ లోని డింపింగ్ పరిసరాలను వాసన రహితంగా తీర్చిదిద్దుతామని, రాంకీ సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సూచించారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్ లోని డంపింగ్ యార్డ్ ను అదనపు కలెక్టర్ సందర్శించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ డంపింగ్ నుంచి వచ్చే రసాయనాలను కాలనీలోకి వదలొద్దని అన్నారు. చుట్టూ నివాసం ఉన్న ప్రాంతాల వారికి మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం డింపింగ్ యార్డ్ సీనియర్ మేనేజర్ సందీప్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా డంపింగ్ ప్రాంతాల చుట్టూ స్ప్రే చేస్తున్నామని, రసాయన నీటిని లిచెట్ ట్రీట్మెంట్తో మంచినీటిగా మారుస్తున్నామని, కొత్త టెక్నాలిజితో వాసన రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, తహాశీల్దార్ సుచరిత, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప పాల్గొన్నారు.





# విలేకరుల బెదిరింపులకు కుటుంబం బలి

- మల్టీలెవల్ స్కీమ్ బాధితుడి ఆత్మహత్య కేసులో కీలక మలుపు
- టంగుటూరులో విషాదంపై వీడిన మిస్టరీ
- ముగ్గురు పిల్లలను చంపి చెట్టుకు ఉరి వేసుకున్న తండ్రి
- పరిచయస్తులతో డబ్బులు కట్టించిన నీరటి రవి
- తమకూ డబ్బులివ్వాలని మీడియా ప్రతినిధుల బెదిరింపులు
- ఐదుగురు రిపోర్టర్లతో నిందితుడిగా హెూంగార్డు
- డబ్బులు వసూలు చేసే మీడియా ప్రతినిధులకు పోలీసు హెచ్చరిక



మంగలి శ్రీనివాస్
ఆంధ్రజ్యోతి రిపోర్టర్


వడ్డే మహేష్
నమస్తే తెలంగాణ


సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి
వార్తా రిపోర్టర్

**రాజేంద్రనగర్, మార్చి 13 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మోకిల పోలీస్ స్టేషన్ పరిధి టంగుటూరు గ్రామంలో ఓ తండ్రి తన ముగ్గురు కుమారులను హత్య చేసి తాను ఆత్మహత్య కు పాల్పడిన ఘటనలో సంచలన విషయాలు వెలుగు లోకి వస్తున్నాయి. నిందితుల్లో ఐదుగురు రిపోర్టర్లతో పాటు ఒక హెూంగార్డు సైతం ఉన్నట్లు పోలీసులు వివరించారు. నీరటి రవి అనే వ్యక్తి ఈ నెల 3వ తేదీన తన కుమారులను హత్య చేసి ఆపై తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే రవి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితు లను గుర్తించారు. ఈ కేసులో ఏ1- తిరుపతి రావు, ఏ2- మంగలి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి రిపోర్టర్), ఏ3- కురుమ శ్రీనివాస్ (ఈనాడు రిపోర్టర్), ఏ4- వడ్డే మహేష్ (నమస్తే తెలంగాణ రిపోర్టర్), ఏ5- సిరిపురం శ్రీనివాస్ రెడ్డి-(వార్తా రిపోర్టర్), ఏ6 - సంకే ప్రవీణ్ కుమార్- మిగితా 2లో


కురుమ శ్రీనివాస్
ఈనాడు రిపోర్టర్


సంకే ప్రవీణ్ కుమార్
సాక్షి రిపోర్టర్

# విలేకరులకు బెదిరింపులకు కుటుంబం బలి

(సాక్షి రిపోర్టర్), ఏ7 – ఆలూరు రాజు (హెూం గార్డు), ఏ8 – మనీలా, ఏ9 – రామకృష్ణలు నిందితులుగా ఉన్నారని పోలీసులు తెలిపారు.

**పోలీసుల కథనం ప్రకారం అసలేం జరిగిందంటే:**
నీరటి రవి ఓ అగ్రికల్చర్ ఆఫీస్ లో సూపర్ వైరజర్ గా పని చేసే సమయంలో 2022లో కంపెనీ పనిమీద ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకు వెళ్లాడు. అక్కడ మనీ సర్క్యులేషన్ కు సంబంధించిన జీఎస్‌ఎన్ ఫౌండేషన్ ప్రతినిధి తిరుపతిరెడ్డితో రవికి పరిచయం ఏర్పడింది. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే లాభాలు వస్తాయని రవిని అందులో తిరుపతి రెడ్డి చేర్పించాడు. ముందుగా రూ.2 వేలు కడితే 45 రోజుల తర్వాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇచ్చి ఆ తర్వాత ప్రతినెల రూ. 1000 చొప్పున ఆరు నెలల వరకు ఇచ్చేవారు. డబ్బులు తిరిగి వస్తుండటంతో రవి తన గ్రామస్తులతో పాటు తన పరిచయస్తులను ఈ స్కీమ్ లో చేర్పించాడు. వారి వద్ద నుంచి సేకరించిన డబ్బులను రవి తిరుపతిరావుకు పంపించేవాడు. ఈ క్రమంలో 8 నెల్ల క్రితం రవి తన గ్రామంలో 0.39 గుంటల భూమిని కొనుగోలు చేసి అందులో తన ముగ్గురు పిల్ల పేరుమీద ఎస్.ఎం.యూ ఫంక్షన్ హాల్ కట్టిస్తున్నారు. అయితే గత మూడు నెలల నుంచి జీఎస్‌ఎన్ ఫౌండేషన్ తరపున తిరుపతిరావు డబ్బులు చెల్లించడం మానేశాడు. దీంతో డబ్బులు కట్టిన వారంతా తమ డబ్బులు ఇచ్చేయాలని రవిపై తరచూ ఒత్తిడి తీసుకువచ్చారు.
ఈ విషయం తెలుసుకున్న నిందితులైన విలేకర్లు తమకు రూ.20 లక్షలు ఇవ్వాలని రవిని బెదిరించారు. లేకపోతే జీఎస్‌ఎన్ ఫౌండేషన్ పేరు మీద పబ్లిక్ వద్ద డబ్బులు కట్టించి వారికి తిరిగి ఇవ్వకుండా మోసం చేశావని, అలాగే ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్ కడుతున్నావని వార్తలు రాస్తామని బ్లాక్ మెయిల్ చేశారు. దీంతో ఫిబ్రవరి 19న తన భార్య బంగారు పుస్తెల తాడు, గొలుగులు తాకట్టు పెట్టి 2,50,000 సదరు రిపోర్టర్లకు ఇచ్చాడు. ఇదే సమయంలో శంకర్ పల్లికి చెందిన నాగరాజు (రాజు) అతని భార్య మనీల కూడా జీఎస్‌ఎన్ సంస్థలో పెట్టుబడి పెట్టారు. వారు కూడా తమ డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తేవడంతో రవి తన భార్య పేరుపై రావుల పల్లి గ్రామంలో అంతకు ముందే కొనుగోలు చేసిన రెండు ప్లాట్ల దస్తావేజులు మరొకరి వద్ద తాకట్టు పెట్టి రూ.18,00,000 తీసుకువచ్చి నాగరాజుకు ఇచ్చాడు. ఈ క్రమంలో మిగతా డబ్బుల కోసం విలేకరులు ఒత్తిడి చేయడంతో భరించలేకపోయిన రవి ఆత్మహత్య చేసుకోవాలని భావించిన రవి తాను చనిపోతే తన పిల్లలు అనాథలు అవుతారని భావించి ఫిబ్రవరి 3వ తేదిన రాత్రి తన ముగ్గురు కుమారుల మెడకు తాడు బిగించి చంపేశారు. అనంతరం తాను కట్టిస్తున్న ఫంక్షన్ హాల్ వద్ద రేకుల షెడ్డులో తాను ఊరేసుకుని సూసైడ్ చేసుకున్నాడు.

**పోలీసుల హెచ్చరిక:**
ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు డబ్బులు వసూలు చేస్తున్న రిపోర్టర్లకు హెచ్చరిక జారీ చేశారు. విలేకర్లు, మరే ఇతర రంగాలకు చెందిన వ్యక్తులు ఎవరినైనా బెదిరించి డబ్బులు వసులూ చేసినా, అలా చేయడానికి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అధిక డబ్బులు వస్తాయని దురాశతో మోసపూరిత స్కీమ్ లు, ఆన్ లైన్ యాప్ లలో డబ్బులు పెట్టి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

### దోసికుంట చెరువులో
## అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు
**ఇరిగేషన్ శాఖ సిఈ ధర్మానాయ కలిసి చర్యలు తీసుకోవాలని కోరినకాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్**




శంషాబాద్, మార్చి 13 (జనంసాక్షి ) శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు రాల్లగూడలోని సర్వే నంబర్ 325 లొ 7 ఎకరాల 29 గుంటల విస్తీర్ణంలో దూసికుంట చెరువు ఉంది. ఆ చెరువును మట్టితో పూడ్చి సెల్లర్లు తీసి భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. దీనితో వర్షపు నీరు పోక. ఓ, ఆర్ ఆర్ , సర్వీస్ రోడ్డు మునిగిపోయే ప్రమాదం ఉందన్నారు. 111 జీవోకు విరుద్ధంగా ఎఫ్ టి ఎల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ సీఈ ధర్మానాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ల పల్లి నరేందర్ కౌన్సిలర్ సంజయ్ యాదవ్ ఫిర్యాదు చేశారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి
**కార్పొరేటర్ సుజాత నాయక్**



**ఎల్బీనగర్, మార్చి13(జనంసాక్షి) :** నూతనంగా ఎన్నికైన కాలనీ ప్రతినిధులు అభివృద్ధిలో భాగ స్వామ్యం కావాలని కార్పొరేటర్ బానో తు సుజాత నాయక్ అన్నారు. హస్తినాపురం సౌత్ కాలనీ అధ్యక్షు లుగా మహేందర్ రెడ్డి ఎన్నికయ్యా రు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పర్యటించాలని కోరినట్లు ఆయన తెలిపారు. కార్పొరేటర్ సుజాత నాయక్ మహేందర్ రెడ్డిని కాలనీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన పావని నీ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ ను కాలనీలో పర్యటించి తమ సమస్యలను స్వయంగా చూసి పరిష్కరించాలని కాలనీ ప్రెసిడెంట్ కోరారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ త్వరలో కాలనీకి వచ్చి సమస్యలను చూచి పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ ,రాంప్రసాద్ ,ఎస్ఎన్ రెడ్డి, శ్రీకృష్ణ ,హనుమంతరావు, సుమతి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న కాంటేస్టడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 13 (జనం సాక్షి) :**
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైదర్శకోట్ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై గణనాథునికి పూజలు జరిపించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల నవీన్ కుమార్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జనార్ధన్ విష్ణు, పాండు,శంకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మోదీ రోడ్డు షోను విజయవంతం చేద్దాం



**మల్కాజిగిరి,మార్చి13(జనంసాక్షి) :**
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మీర్జాల్ గూడ నుండి మల్కాజిగిరి చౌరస్తా వరకు జరిగే రోడ్ షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు సూచించారు.బుధవారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.బిజెపి కార్యకర్తలు,రాష్ట్ర నాయకులు అందరూ కలిసి రోడ్ షో లో ప్రజలు భారీ ఎత్తున పాల్గొనే విధంగా చూడాలని కోరారు,మల్కాజిగిరిలో ఇది ఒక పెద్ద పండగ కార్యక్రమంలా ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షో నిర్వహించాలని అన్నారు.రోడ్ షోకు 2 లక్షల మంది హాజరయ్యే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు చంద్ర శేఖర్, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్,కాసం వెంకటేశ్వర్లు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆర్కే శ్రీనివాస్,డిఎన్ వెంకటేష్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్, మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్,భాను ప్రకాష్ బీజేవైఎం మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## రత్నదీప్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**ఖైరతాబాద్, మార్చి 13 (జనం సాక్షి) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రత్నదీప్‌లో వినూత్న కార్యక్రమాలు చేప ట్టారు. హైదరాబాద్ లో రత్నదీప్ నిర్వహించిన ఇం టరాక్టివ్ సెషన్ లో పాల్గొన్నవారు మహిళల ఆరో గ్య ఉత్పత్తులపై తమ ఆలోచనలను పంచుకున్నా రు. తద్వారా బహిరంగ చర్చ, మహిళా సాధికారత కు ఒక సురక్షితమైన వేదికను సృష్టించారు. రత్నదీ ప్‌లోని మొత్తం ఉద్యోగుల్లో 65 శాతానికి పైగా మ హిళలే ఉన్నారంటూ, మహిళా సాధికారతకు తో డ్పడటంలో తమ అంకితభావాన్ని నొక్కి చెప్పారు. రత్నదీప్ ప్రతిచోటా మహిళల శక్తిని, స్థితిస్థాపకత ను, విజయాలను కీర్తిస్తూ స్త్రీత్వ స్ఫూర్తిని చాటిచె ప్పింది. మహిళలందరూ నడిపే దుకాణాన్ని ఏర్పా టుచేయడం ద్వారా రత్నదీప్ సమ్మిళితత్వానికి ఒక ఉదాహరణను సృష్టించింది.

## దీపాదాస్ మున్షిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి,మార్చి13(జనంసాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్సి ని గాంధీభవన్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ నేరెడ్ మెట్ కు చెందిన సీనియర్ నాయకులు చెన్నారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప పుష్పగుచ్చాలు అందజేశారు.పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆమె సూచించినట్లు తెలిపారు.

### కవయిత్రి కుమ్మరి మొల్లంబ ఘనంగా 584వ జయంతి వేడుకలు



**శంషాబాద్, మార్చి 13 (జనంసాక్షి ) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుమ్మరి సంఘాల నాయకులు కౌన్సిలర్ భారతమ్మ ఆధ్వర్యంలో రచయిత్రి కుమ్మరి మొల్ల మంబ 584 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్కృతంలో నుంచి రామాయణాన్ని తెలుగులోకి అనువదించిన రచయిత్రి కవి రత్న తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ కుమ్మరి మొల్లమంబ 584 జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి, తెరాస పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కొనమొల్ల శ్రీను, దేవేందర్, సరికొండ వెంకటేష్, బాలరాజు, శ్రీకాంత్, చిన్న, సందీప్, శ్రీకాంత్, బాబు, సంజీవ, సూరి వెంకటేష్, సాయి, శేఖర్, కుమార్, యాదగిరి, కుల సంగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## మదనపల్లి చౌరస్తా వద్ద కారు దగ్ధం

- ముగ్గురు క్షేమం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**శంషాబాద్, మార్చి 13 (జనంసాక్షి) :**
శంషాబాద్ మండల పరిధిలోని మదనపల్లి చౌరస్తా వద్ద కారులో ఆకస్మికంగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది. కారులో ముగ్గురి వ్యక్తులు ప్రయాణిస్తున్నారు వారికి ఎలాంటి గాయాలు లేకుండా క్షేమం గా బయటపడ్డారు. పోలీసు తెలిపిన వివరాలు ప్రకారం కేత ఉపేందర్ రావు, డ్రైవర్ రాజేష్, స్నేహితుడు కళ్యాణ్ ముగ్గురు కలిసి ఖమ్మం నుంచి రాయచూర్ కారులో బయలుదేరారు, బుధవారం తెల్లవారుజామున మూడు గంటల 30 నిమిషాలకు శంషాద్ మండల పరిధిలోని మదనపల్లి చౌరస్తా వద్ద కారులో ఆకస్మికంగా మంటలు చెలరేగి కారు పూర్తిగా దగ్ధమైంది, అందులో ముగ్గురు వ్యక్తులు కారులో నుంచి క్షేమంగా బయటపడ్డారు, ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

## స్వాగత తోరణానికి మరమ్మతులు చేయండి



**మర్పల్లి మార్చి 13 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలోని రైల్వే ట్రాక్ సమీపంలో ఏర్పాటుచేసిన స్వాగత తోరణం పాడైపోయింది. నాలుగు సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన స్వాగత తోరణం వర్షానికి తడిసి, ఎండలకు ఎండి పూర్తిగా తుప్పు పట్టి పోయింది. బోర్డుపై ఉన్న పేరు కూడా కనబడటం లేదు. ఇకనైనా దాన్ని కొత్త పెయింట్ వేయించి వాటిపై ఉన్న పేర్లను ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూలో మళ్ళీ రాయించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

### ఆరుట్ల గ్రామంలో శిథిల వ్యవస్థకు చేరిన

# పేదల ఇండ్లను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్

**ఇబ్రహీంపట్నం, మార్చ్13(జనంసాక్షి):** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శిథిల వ్యవస్థకు చేరిన పేదల ఇండ్లను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాష గ్రామ కార్యదర్శి దాసరమోని రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఇండ్లను పరిశీలించడం జరిగింది. ముఖ్య అతిథిగా మంచాల సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ప్రజలకు వాగ్దానం చేసిన ప్రకారం అరు గ్యారంటీల సంక్షేమ పథకాల్లో ఒకటైన ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఐదు లక్షల రూపాయలు సహాయం చేస్తాం ఇంటి స్థలం కూడా లేని పేద ప్రజలకు ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది బి ఆర్ఎస్ ప్రభుత్వం మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను సంక్షేమ పథకాలు అమలు చేయకుండా మోసం చేసింది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చింది అంటే మాట తప్పదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారు అర్హులైన ప్రతి పేదవాడికి ఆరు గ్యారంటీల పథకాలు మంజూరు చేయించడానికి సిద్ధంగా ఉన్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగరాములు, నాయకులు నూకం సుధాకర్,కంబాలపల్లి బుగ్గరాములు, తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ భారం తగ్గించాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్



**దోమ మార్చ్ 13(జనం సాక్షి)** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వెంచర్లు వేసినప్పుడు అవినీతి అధికారులు అలసత్వం ప్రదర్శించారు. వాటిని కొన్న ప్రజలు మాత్రం జరిమానాలు కట్టవలసిరావడం శోచనీయం అని బిఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకం ప్రకటించింది.నాలా చార్జీలు రోడ్డు వెడల్పు సామాజిక అవసరాలకు 10% భూమి లేకపోవడం వంటివాటికి భారీగా రుసుములు చెల్లించవలసి వుంటుంది. దాని ప్రకారం క్రమబద్ధీకరణ చేసుకోవాలంటే లక్షల్లో డబ్బులు వెచ్చించవలసి వస్తుంది. ఇది ప్రజలపై పెనుభారం అవుతుందనే ఆనాడు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అప్పుడే కోవిడ్ మహమ్మారి రావడం వలన పెద్దగా ఉద్యమ రూపం దాల్చలేదు.ఆనాడు ప్రతిపక్షంలో వున్నటువంటి మీరందరు కూడా దానిని వ్యతిరేకించారు.ఇలాంటి ప్రజా వ్యతిరేకమైన ప్రభుత్వ విధానాలకు ప్రజల ఆగ్రహమే మీకు అధికారాన్ని కట్టబెట్టింది. సామాన్య ప్రజానీకానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షల పథకం అమలు చేయడం సంతోషించదగిన విషయం కానీ దీనితోపాటు ఎల్ఆర్ఎస్ భారం కూడా తగ్గించవలసిన అవసరమున్నది.కాబట్టి ప్రజలపై భారం తగ్గించేలా ఎల్ఆర్ఎస్ విధివిధానాలలో మార్పు తేవాల్సిందిగా కోరారు.

### తాండూరు నియోజకవర్గంలో

# 8 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

- మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా, వికారాబాద్ జిల్లా అంతట ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్.
- వాల్ రైటింగ్స్, పోస్టర్లు తొలగించాలని ఆదేశాలు
- నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు



**తాండూరు మార్చి 13(జనంసాక్షి) :** తాండూరు నియోజకవర్గంలో 8 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని నియోజక వర్గ ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం తాండూర్ నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులు , ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు కిలోమీటర్లు పైబడి ఉన్న అనుబంధ గ్రామాలు, తండాలు ఉన్నచోట 8 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గం మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎన్నికల క్రిందికి వస్తున్నందున, వికారాబాద్ జిల్లా మొత్తం ఎలక్షన్ కోడ్ వర్తిస్తుందని వేల్లడించారు. రాజకీయ పార్టీల వాల్ రైటింగ్స్ పోస్టర్లు బ్యానర్లు తొలగించాలని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో లకు, తాసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, తాండూరు తాసిల్దార్ తారా సింగ్ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరు సహకరించండి

- వంద రోజులలో రైల్వే వంతెన పనులు పూర్తి
- కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్

**తాండూరు మార్చి 13(జనంసాక్షి)** పట్టణ అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్ కోరారు.తాండూరు పట్టణం పాత తాండూరు మార్గంలోని రైల్వే వంతెన పనులు ప్రారంభమైన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనివాస్ మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డి కృషితో వంద రోజుల్లో రైల్వే వంతెన పూర్తి అవుతుందని తెలిపారు .పాత తాండూరు ప్రజల కళా నెరవేరినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రాంత ప్రజలను కోరారు. 10 సంవత్సరాలలో గత పాలకులు చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,బష్కర్ ,వెంకటేష్,అయుబ్ ఖాన్ ,మిర్చి వెంకట్ ,శ్రీనివాస్, నారాజైపాల్ రెడ్డి ఉన్నారు.

## చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అబినందనియం

### ఎస్ నారాయన్ రెడ్డి, ఆర్ శ్రవణ్ కుమార్



**తాండూరు మార్చి 13(జనంసాక్షి) :** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అబినందనియమనిఎస్ నారాయన్ రెడ్డి, ఆర్ శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ లో గిడ్డ శ్రీనివాస్ తన వంతు సహాయంగా పేద ప్రజల దహార్థి తీర్చేందుకు తన సొంత డబ్బులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ నారాయన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువత సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని అన్నారు .చలివేంద్రం ఏర్పాటు చేయడం అబినందనియమని తెలిపారు.

ఈ కార్యక్రమం చేస్తున్నందుకు గిడ్డ శ్రీనివాస్ ని నారాయణరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామస్తులు సెక్రెటరీ సంజీవ్, మాజీ సర్పంచులు ఆర్ శ్రవణ్ కుమార్, బి నారాయణ, ముజీఫ్, ఎండి మైపూస్,పాండు, డాక్టర్ సురేష్, సజ్జని,యేసు,చెక్క భీమయ్య,అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- 40 సంవత్సరాల చరిత్ర తర్వాత ఆర్యవైశ్యులకు సముచిత స్థానం
- ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- రాష్ట్ర అధ్యక్షులు జిల్లా కోశాధికారి తాండూర్ ఆర్యవైశ్య సంగం రొంపల్లి సంతోష్ కుమార్ గుప్త



**తాండూరు మార్చి 13(జనంసాక్షి) :** ఆర్యవైశ్యుల కు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉందని 40 సంవత్సరాల చరిత్ర తర్వాత ఆర్యవైశ్యులకు సముచిత స్థానం లబించిందని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ యూత్ జెనరల్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు వికారాబాద్ జిల్లా కోశాధికారి తాండూర్ ఆర్యవైశ్య సంగం రొంపల్లి సంతోష్ కుమార్ గుప్త పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్యుల పేదల పక్షాన నిరంతరం గొంతు వినిపిస్తున్న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పాల శ్రీనివాస్ గుప్తకి కృతజ్ఞతలు తెలిపారు. 40 సంవత్సరాల చరిత్ర తర్వాత ఆర్యవైశ్యులకు సముచిత న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని,దీని వల్ల తెలంగాణలో ఉన్న నిరుపేద ఆర్యవైశ్యులందరికి న్యాయం జరుగుతుంది అన్నారు.

## సీసీ రోడ్డు పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్ పి.రాజేందర్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 13(జనం సాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నానని డిప్యూటీ మేయర్ పి. రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 15 వ వార్డు హైదర్షకోట్ పాత గ్రామంలో జరగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగీతం దశరథ్, లక్ష్మారెడ్డి , సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పాండురంగ స్వామి దేవాలయం వార్షికోత్సవం

### కనుల పండుగగా స్వామి అమ్మవార్ల కళ్యాణం



**తాండూరు (జనం సాక్షి) :** తాండూరు పట్టణం మల్ రెడ్డి పల్లి రోడ్డు మార్గంలో కొలువైన శ్రీ పాండురంగ స్వామి దేవాలయం 29వ వార్షికోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించే వారు.10 గంటలకు స్వామివారి కళ్యాణం కనుల పండుగగా భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలు పటిస్తు కళ్యాణం జరిపించారు. అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటలకు సంధ్యాలహరి పారాయణం, ఐదు గంటలకు స్వామివారి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో భజనలు ఆలపిస్తూ సంకీర్తనలతో కొనసాగించారు .అనంతరం ఆలయ ధర్మకర్త మేడిశెట్టి జగన్నాథం చంద్రకళదంపతుల ఆధ్వర్యంలో 1లక్షపూల అర్చన మరియు హోమం నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ ,కౌన్సిలర్ సాహు శ్రీలత, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు కోట్రికా విజయలక్ష్మి, సునీత సంపత్, కౌన్సిలర్ ప్రభాకర్ నీరజబాల్ రెడ్డి, శోభారాణి, పట్టణ భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఉద్యమించండి

### ఆర్ ఎస్ యు వ్యవస్థాపక అధ్యక్షులు రవిశంకర్




**కొడంగల్ మార్చి13(జనం సాక్షి):**
కొడంగల్ స్థానిక కార్యాలయంలో జరిగిన రెవల్యూషనరీ విద్యార్థి సంఘం అర్.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశం ఆ సంఘం నాయకులు భీమ్ రాజ్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా వచ్చిన అర్.ఎస్.యు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ రంగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీసంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు పెరిగిన ధరలుగా అనుకూలంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.అలాగే ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్, కమాటి, నైట్ వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని అలాగే ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ సంక్షేమ హాస్టల మెయింటెనెన్స్ ఖర్చులు కింద ప్రతి సంక్షేమ హాస్టల్ కు 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సమస్యలకు నిలయంగా ఉన్న కస్తూర్బా పాఠశాలలో గురుకులం పాఠశాల పర్యవేక్షణ పై దృష్టి పెట్టి విద్యార్థులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని, చదువు పేరుతో దోపిడీ చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో పదివేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇప్పుడు మాత్రమే తెలంగాణలో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. సమావేశం అనంతరం 9 మందితో నూతన అర్ఎస్ యు రాష్ట్ర కమిటీని ప్రకటించారు.రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కే.చంద్రశేఖర్ రాష్ట్ర అధ్యక్షులుగా వి.భీమరాజు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సురేష్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలరాజ్ గౌడ్,ప్రభాకర్ ముదిరాజ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా పి.రమేష్, కేశవులు, డి,శ్రీకాంత్ రాష్ట్ర కోశాధికారిగా బి.చంద్రశేఖర్ లను ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ప్రకటించారు.

# జగదీశ్వర్‌కు శుభాకాంక్షల వెల్లువ



జవహర్ నగర్, మార్చి 13, జనంసాక్షి : టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన జగదీశ్వర్‌కు తెలంగాణ మున్సిపల్ యూనియన్ నాయకులు అభినందలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జి.ప్రభాకర్ యాదవ్ సమక్షంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి వెంకటగోపాల్, కోషాధికారి గుత్తా శ్రీధర్ రెడ్డి , మున్సిపల్ అధికారులు జి.రవీందర్ రెడ్డి , డి. నరేందర్ రెడ్డి , జి.శ్రీదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

### రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయం



**తాండూరు మార్చి 13(జనంసాక్షి) :**
ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం తాండూరు పట్టణంలో ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమళ్.,యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్తాలు మాట్లాడుతూ గత పదేళ్ళ పోరాటం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమన్నారు. క్యాబినెట్ నిర్ణయం వెంటనే అమలుపరిచి కార్పొరేషన్ కు 5000 కోట్ల నిధులు కేటాయించి వైశ్యులకు ఉపయోగపడే విధంగా మార్గదర్శకాలు ఉండేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం వీరేందర్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొత్రిక విజయలక్ష్మి, సంఘ కార్యదర్శి కోట మురళి కృష్ణ, కోశాధికారి రొంపల్లి సంతోష్ కుమార్, బి. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ కుమార్,మాజీ కార్యదర్శులు సల్లా దామోదర్, కుంచం మురళీధర్ మహిళా సంఘ కార్యదర్శి మంకాల స్వప్న ఉపాధ్యక్షురాలు గుబ్బ ప్రగతి, కార్యవర్గ సభ్యులు గుముదాల గౌరీ శంకర్.,కోడూరు వినోద్ కుమార్. సొంతు సత్యనారాయణ , దేవగారి రమేశ్, పొట్లిమహరాజ్ దేవస్థానం చైర్మన్ తర్లపల్లి భాను కుమార్ .తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

- జై భీమ్ యూత్ అధ్యక్షులు భరత్ అందివేత
- విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



**యాచారం మార్చ్13(జనం సాక్షి):**
మండల పరిధిలోని నందివనపర్తి జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రి ప్యాడ్స్ అందజేశామని యూత్ అధ్యక్షుడు భూపతి భరత్ తెలిపారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ..... ముందుగా విద్యార్థులకి శు భాకాంక్షలు తెలిపారు.విద్యార్థులకు పరీక్ష సమయంలో నూతన ఉత్సాహం నింపిన వారవుతామని, విద్యార్థి దశ నుండి, ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి, ఉండాలని విద్యార్థులందరూ చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని "విద్యార్థి భవిష్యత్తుకు పునాది ఈ పదవ తరగతి" అని జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. చదువు ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతా మని విద్యార్థులందరూ పరీక్షల సమయంలో సెల్ ఫోన్లు పక్కన పెట్టి చదువుపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే విద్యార్థులకు యూత్ నుండి ప్యాడ్లు పంపిణీకై సహకరించిన మరాటి యాదయ్య కుటుంబా నికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జై భీం యూత్ కు ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషన్ నాయక్, ఉపాధ్యాయుని, జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు ముందే సిపిఎస్ రద్దుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

### తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్



**ఇబ్రహీంపట్నం మార్చి 13 (జనం సాక్షి) :**
లోక్ సబ ఎన్నికలకు ముందే సిపిఎస్ రద్దు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో తపస్ వీరపట్నం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వడ్ల రాజేందర్ మరియు ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో మండల కార్యనిర్వాహక వర్గ సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ లోకసభ ఎన్నికలకు ముందే సిపిఎస్ విధానం విధానం ను రద్దు చేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలనీ, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ లను విడుదల చేయాలని, ఎస్ ఎస్ ఏ లో పనిచేస్తున్న టీచర్ లు మరియు సిబ్బందికి మినిమం టైం స్కేల్ ను అమలు చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తపస్ నిరంతరం పోరాడుతుంది అని అన్నారు. రాష్ట్రం లో నూతన విద్యా విధానం ను అమలు చేయాలని, ప్రభుత్వం చోరవ తీసుకొని ఉపాధ్యాయుల ప్రమోషన్ లు, బదిలీ లు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సార్, సురేష్ సార్ మరియు తపస్ రంగారెడ్డి జిల్లా, మండల భాద్యులు, తపస్ ముఖ్య కార్యకర్తలు నర్సింహా, రాము, ఆనంద్, శివ కుమార్, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్యుల నూతన కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఆర్యవైశ్య సంఘం నేతలు



**కుత్బుల్లాపూర్, మార్చి 13(జనం సాక్షి) :**
ఆర్య వైశ్యుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించటంతో బుదవారం జగద్గిరిగుట్ట బస్ స్టాప్ లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆర్యవైశ్య సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు పంచి టపాకాయలు కాల్చి తమ ఆనందాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నడూ ఆర్యవైశ్యుల గురించి ఆలోచించలేదని ఆర్యవైశ్యులలో పేద ప్రజలు ఉన్నారని ఈ కార్పొరేషన్ ఏర్పాటు తో పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభ వైస్ ప్రెసిడెంట్ తేరాల శ్రీనివాస్ గుప్తా, వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రేగురి ప్రవీణ్ గుప్తా, ప్రెసిడెంట్ ఉప్పల రమేష్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ నేతి శంకర్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం రామచందర్ గుప్తా, మెతుకు సత్తయ్య గుప్తా, గోలి రాజయ్య గుప్తా, గోలి శంకర్ లింగం గుప్తా, యూత్ అధ్యక్షులు పబ్బ నరేష్ గుప్తా, కోశాధికారి లింగ వేణు గుప్తా, కృష్ణమూర్తి గుప్తా, శివ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసిన నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వికారాబాద్ రూరల్ మార్చ్ 13 జనంసాక్షి**
ఖమ్మం జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన చేవెళ్ల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భానూరి ఉపేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ కుమార్ యాదవ్, మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కుమార్, నాగేష్, ఆంజనేయులు పార్టీ నాయకులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సోషల్ మీడియాలో వైరల్ గా మారిన వీడియో

## మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ మమత



**మహేశ్వరం మార్చి 13 (జనం సాక్షి) :**
రెండు రోజుల క్రితం మీర్ పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మేయర్ దుర్గ దీపు లాల్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంలో నమ్మించి మోసం చేశారని బీజెపి నుండి మేయర్ అభ్యర్థిగా భావించిన నీల రవి నాయక్ తన వాట్సప్ స్టేటస్ లో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ వీడియోలు పెట్టడం స్థానికంగా చర్చనీయా అంశంగా మారింది.
తమ వీడియోలు వాట్సప్ స్టేటస్ లో పెట్టడం పై బీఆర్ఎస్ చెందిన కార్పొరేటర్లు,ఆ పార్టీకి చెందిన నాయకులు అభ్యంతర వ్యక్తం చేస్తూ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో నీలా రవి నాయక్ పై ఫిర్యాదు చేశారు.కార్పొరేటర్ మమత తో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్ల పై వీడియో క్రియేట్ చేసి వాట్సప్ గ్రూపులలో సెండ్ చేస్తున్నారని తమ పరువు భంగం కలిగించే వివరిస్తున్నారు వారి పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# వైద్యశాఖ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

**హైదరాబాద్,మార్చి13:** తెలంగాణ రాష్ట్రం వైద్య శాఖలో ఖాళీలను భర్తీకి చేయడానికి ఆర్థిక శాఖ అనుమతిస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ఈ నోటిఫికేషన్ విడుదల కానుంది. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాక.. వాటిలో బోధనా సిబ్బందిని నిమించేందుకు రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది. మెడికల్ కాలేజ్ల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెండ్లు అన్ని కలిపి 4,356 పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నారు. 3,155 పోస్టులు కాంట్రాక్ట్, 1,201 మందిని గౌరవ వేతనంతో భర్తీ చేసేందుకు అనుమతులిచ్చినట్లు ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు. అందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,459, ట్యూటర్లు 412, సీనియర్ రెసిడెంట్ పోస్టులు 1,201 ఉన్నాయి. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా సత్వరమే నియామకాలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సాయిరాం కాలనీ సమస్యలను పరిష్కరిస్తా... ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపలి, మార్చి 13 (జనంసాక్షి) :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ సాయిరాం కాలనీ సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తానని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈమేరకు సాయిరాం కాలనీ వాసులు హఫీజ్పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ నేతృత్వంలో బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని కాలనీలో నెలకొన్న సమస్యలనుగూర్చి వినతి పత్రం సమర్పించి సమస్యలను వివరించారు. ఇందులో భాగంగా చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేతో చర్చించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి హఫీజ్పేట్ డివిజన్ సాయిరాం కాలనీ అభ్యున్నతికై తాను నిజాయితీగా ముందుకు సాగుతానన్నారు. త్వరలోనే సాయిరాం కాలనీలో పర్యటించి స్థానిక ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుంటానని, ఆయా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో దశలవారీగా పూర్తి చేస్తానని ఆయన భరోసాని ఇచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో హఫీజ్పేట్ డివిజన్ ఎంతో కీలకమైందని, డివిజన్ పరిధి సాయిరాం కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని, తద్వారా స్థానికంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి పాటుపడతానన్నారు. హఫీజ్పేట్ డివిజన్ తద్వారా సాయిరాం కాలనీతోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గం



పరిధిలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలతో సత్సంబంధాలను కలిగి నియోజకవర్గ అభివృద్ధికి కంకణబద్ధుడినై ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, ప్రభుత్వ సహకారంతో ప్రతి సమస్యకు పరిష్కారం చూపించి శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంవైపు నడిపిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సాయిరాం కాలనీలో మౌలిక వసతుల కల్పన, మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సాయిరాం కాలనీ బస్తీ ప్రజలు పాండు ముదిరాజ్, బాబుగౌడ్, వెంకటేష్, జితేందర్, మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు స్వాగతిస్తున్నాం

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి

**వికారాబాద్ రూరల్ మార్చ్ 13 జనం సాక్షి :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం క్యాబినెట్ నిర్ణయాలను స్వాగతిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పక్కల బందిగా అమలు చేస్తూ ప్రజా పాలనా కొనసాగిస్తుందని వేమారెడ్డి అన్నారు క్యాబినెట్ నిర్ణయాల్లో భాగంగా కొత్త రేషన్ కార్డుల జారీకి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది.



అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందించాలని తీర్మానించింది. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ. 22,500 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. అలాగే 16 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని తీర్మానించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై దాదాపు రెండున్నర గంటలసేపు చర్చించింది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# కొడంగల్‌లో ఆర్యవైశ్యుల సంబరాలు





- క్యాబినెట్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**కొడంగల్ మార్చి13(జనం సాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులు క్యాబినెట్లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో కొడంగల్ పట్టణ కేంద్రంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అంబేద్కర్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా ,కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్ ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పది సంవత్సరాల కాలంలో ఆర్యవైశ్యులకు హామీలు ఇచ్చి మోసం చేశారనిఎద్దేవా చేశారు. ఆర్యవైశ్యులలో కూడా ఎంతోమంది పేద కుటుంబాలు ఉన్నారని వారందరికీ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఎంతో చేయూతనిస్తుందని ఆర్యవైశ్యుల కష్టసుఖాలు తెలుసుకున్న ముఖ్య మంత్రి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు క్యాబినెట్లో ఆమోదం తెలిపినందుకు ఎనుముల రేవంత్ రెడ్డికి సహచర మంత్రులు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా ,కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, ఎంపీపీ ముద్దప్ప దేశ్ ముఖ్ ఆకుల ప్రవీణ్ ,కొత్త ఎల్లయ్య, విశ్వనాథం గుప్తా,కోట్రికే లక్ష్మీనారాయణ గుప్తా,నందారం వెంకటరత్నం గుప్తా, కటకం గౌరీ శంకర్ గుప్తా ,అన్నారం మురళీకృష్ణ గుప్తా,కొక్కోల్ల చందు,కటకం వెంకటేశం గుప్తా,బిచ్చయ్య గుప్తా , శ్రీనివాస్ గుప్తా,వెంకటేశం గుప్తా, చంద్రశేఖర్ గుప్తా తదితర ఆర్యవైశ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెపా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

# బొట్లపల్లి సంజీవన్ కుమార్ ఏకగ్రీవ ఎంపిక

**మొయినాబాద్, మార్చి 13(జనం సాక్షి):**
ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపాభవన్( కోఠీ) హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సామవేశములో తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రధనకార్యదర్శిగా రావుల పల్లి గ్రామం,పరిగి మండలం,వికారాబాద్ జిల్లాకు చెందిన బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ గారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు. బొయిని జగన్ మోహన్ ముదిరాజ్ లు తెలిపారు. ఈ సమావేశం లో జరిగిన రాష్ట్ర కార్యవర్గం సంజీవన్ కుమార్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా సంజీవన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అభ్యున్నతికి, ముదిరాజ్ విద్యార్థుల ఉన్నతికి సహాయ సహకారాలు అందిస్తున్న మెపా కార్యక్రమాలు, తాను జాతికి సేవచేయాలనే తపనతో ఈ బాధ్యతలు తీసుకున్నానని, తనను ఎన్నిక చేసిన, రాష్ట్ర అధ్యక్షులు ,గౌరవ అధ్యక్షులు రాష్ట్ర, జిల్లా,మండల కమిటీ సభ్యులకు,వికారాబాద్ జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.
అనంతరం ...మెపా రాష్ట్ర అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,జగన్ మోహన్ ముదిరాజ్లు ,మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఉద్యోగ, సాధికారత కోసం మెపా పనిచేస్తుందని అన్నారు.మన జనాభా ఎంతో అంత శాతం చట్టసభల్లో సీట్లు దక్కేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు.రిజర్వేషన్ పంపిణీ సరిగా లేదని, ముదిరాజ్‌లకు బీసీ–డీ గ్రూపుతో చాలా అన్యాయం జరుగుతోందని, జనాభా ప్రాతిపదికన వెంటనే ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చి సామాజిక న్యాయం పాటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వృత్తితో పాటు అక్షరాస్యతలో కూడా ముదిరాజ్‌లు ముందంజలో ఉండాలని మెపా అందుకు కృషి చేస్తుందని అన్నారు

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, మార్చి13(జనం సాక్షి):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్, భారత జాగృతి శ్రేణులు ఆమె ఇంటికి చేరుకొని భారీ కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్(ఐఅఖీ)ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మరోవైపు, సామాజిక మాధ్యమాల ద్వారా ఎమ్మెల్సీ కవితకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు .

# కెవిఆర్ డంపింగ్ యార్డ్‌లో సిఐటియు ఘనవిజయం

## సిఐటియును గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు
## సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 13 (జనంసాక్షి) :** కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కొరకు, అందరిని ఐక్యం చేస్తూ, సీఐటీయూ పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగుభాస్కర్ అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కెవిఆర్ డంపింగ్ యార్డ్ కంపెనీలో బుధవారం జరిగిన ఎన్నికలలో సిఐటియు 218, బిఆర్ టి యు 51 పై, 167 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ఈ విజయం కార్మికుల విజయమని, కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ విజయం కార్మికుల ఐక్యమత్యాన్ని చూపించిందని రాబోయే కాలంలో కూడా కార్మికుల సంక్షేమం కోసం, హక్కుల కొరకు, అందరిని ఐక్యం చేస్తూ, సీఐటీయూ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా చెప్పారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు డీజీ నర్సింగ్ రావు మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కొరకు సిఐటియు



ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో రాజీలేని పోరాటం సిఐటియు చేస్తుందన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి



జె.వెంకటేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్, ఉపాధ్యక్షుడు పి.గణేష్, లింగస్వామి, జి.శ్రీనివాసులు, వి ఆర్ యూనియన్ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, రత్నం, సుభాన్, రామకృష్ణ, హరినాథ్, సురేష్, అప్రాక్ యూనియన్ కార్యదర్శి బీ.వీ.సత్యనారాయణ హాజరయ్యారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి

## రాంపల్లి నూతన ఆలయ కమిటీ సభ్యులు





**కీసర, మర్చి 13 (జనంసాక్షి) :** నాగారం మున్సిపాలిటీ పరిధి రాంపల్లిలోని రామాలయంలో కౌన్సిలర్లు పంబల సరితా రమేష్, ఎలిజాల నాగేష్ గౌడ్, గోక కళవతి యాదగిరి, లక్ష్మీవేణు, కో ఆప్షన్ సభ్యుడు క్యాసారం అశోక్ గౌడ్ కాలనీవాసుల సమక్షంలో శివాలయం, రామాలయం, శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శివాలయం అధ్యక్షుడిగా ఏనుగు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సాయిరాజు, కోశాధికారిగా గవాస్కర్, కార్యవర్గ సభ్యులు.. రామాలయం అధ్యక్షుడిగా రామారం నర్సింహ్మా గౌడ్, ఉపాధ్యక్షుడిగా ఎలసాని నర్సింహ్మా యాదవ్, ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్ చారి, కోశాధికారిగా గండిపల్లి మదన్, కార్యవర్గ సభ్యులు.. శ్రీ మహంకాళి ఆలయం అధ్యక్షుడిగా ఎలసాని భూమయ్య యాదవ్, ఉపాధ్యక్షుడిగా మంచాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా కొండేటి లక్ష్మారెడ్డి, కోశాధికారిగా మీసాల ఎల్లమయ్య కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, యువజన సంఘాల యువకులు, వివిధ కాలనీవాసులు పాల్గొన్నారు

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు కార్యకర్తలు




మహేశ్వరం, మార్చి13 (జనం సాక్షి) : రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి మెంబర్ దేపా భాస్కర్ రెడ్డి , నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై బర్త్డే కేకులను కట్ చేసి, శాలువాలు కప్పి బొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాచిలుక ఉపేందర్ రెడ్డి ని క్రేన్ సహాయంతో భారీ గజమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఏఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుకు వచ్చే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, గత ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రజాసేవకే అంకితమైన ఉపేందర్ రెడ్డి ఆ భగవంతుని ఆశీర్వాదంతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇచ్చి రానున్న రోజుల్లో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని పార్టీలో ఉన్నత పదవులు అలంకరించి ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. ఆర్కే పురం డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులుపాల్గొన్నారు

# నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలరించిన టిఎల్ఎం మేళా




**కీసర, మర్చి 13 (జనంసాక్షి) :** నాగారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్ లెర్నింగ్ మెటీరియల్స్ (టిఎల్ఎం) మేళాను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ జిల్లా ఏఎంఓ రవీందర్ రాజులు, ఎంఎన్ఓ జమదాగ్ని, కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏఎంఓ రవీందర్ రాజులు మాట్లాడుతూ.. భాషాభివృద్ధిలో టీచర్ లెర్నింగ్ మెటీరియల్స్ యొక్క పాత్ర అత్యంత ప్రభావయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 6,9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన, వివిధ రకాల నమూనాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఏ భాషనైనా శ్రద్ధ వహించి నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చేసిన వివిధ రకాల నుమునాలను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తిరుపతి రెడ్డిని అధికారుల సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సంధ్యారాణి, వీర రాఘవరావ్, రాజ్యలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలు వాడితే కఠిన చర్యలు



**జవహర్ నగర్ (జనంసాక్షి) :** డ్రోన్ కెమెరాలు వాడితే కఠిన చర్యలు తప్పవని జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం జవహర్ నగర్ పోలీసులు ఒక ప్రకటన విడుదల చేశారు. ర్యాలీలు, సమావేశాల్లో డ్రోన్ కెమెరాలు వాడరాదని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**రాజేంద్రనగర్, మార్చి 13 (జనంసాక్షి) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున ఓ వ్యక్తి అత్తాపూర్ ఎన్.ఎం గూడ చౌరస్తా రోడ్డు సమీపంలో హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరు నిందితులను 24 గంటల్లోపు అత్తాపూర్ పోలీసులు కేసును కేసును ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ ఏసిపి టి. శ్రీనివాస్ ,అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చిన్న చిన్న గొడవలతో అత్తాపూర్ పిఎస్ పరిధిలో వ్యక్తిని హత్య చేయడంలో ఇద్దరు నిందితులను పట్టుకున్నామని ఆయన తెలుపుతూ అత్తాపూర్ సాయినగర్ కాలనీకి చెందిన రాంలింగ్ లుల్లే(23) పాన్ షాప్ వ్యాపారం చేస్తుండేవాడు,ఎ2గా అత్తాపూర్ మారుతి నగర్ ఎన్.ఎం గూడ కు చెందిన చిట్టే శివలింగ్, (23 ), రాపిడో రైడర్, గా మృతి నిర్వహిస్తూన్నాడు. ఒకానొక సన్నివేశంలో చిన్న సమస్యపై గొడవ పడి, ఫిర్యాదుదారుని అతని స్నేహితులను కొట్టాడు, అదే సమయంలో నిందితుడు A2. శివలింగ్ మరియు A3. శంకర్ బాధితుడు మరియు A1ని పట్టుకున్నాడు. రామ్లింగ్ లుల్లే తన వద్ద ఉన్న కత్తిని తీసుకుని, అతనిని చంపాలనే ఉద్దేశ్యంతో బాధితుడిని అతని చంక, ఛాతీపై పొడిచాడు. ఎ3గా శంకర్ ఫెరారీ లో ఉన్నాడని అతని కోసం గాలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# నూతన డిపిఓ వెంకటయ్యకు శుభాకాంక్షలు



**కీసర, మర్చి 13 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య కు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా నుంచి బదిలీ మీద, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన డిపిఓ గా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకటయ్యను నాగారం మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మర్యాదపూర్వంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.